విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 23, ఫిబ్రవరి 2025

ఇరుకు దారి.. విస్తరిస్తే ప్రయోజనకారి

విశాలాంధ్ర -చాగలమర్రి : ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని పట్టణాల్లో ఒకటి చాగలమర్రి చాగలమర్రిలో రహదారులు ఇరుకుగా ఉండ డంతో నిత్యం ట్రాఫిక్ సమస్యల తలెత్తుతున్నాయి. పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు నుంచి పెద్దమ కానం వరకు రహదారికి ఎదురె దురుగా వాహనాలు వచ్చినప్పుడు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. రహ దారులు ఇరుకు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. అధికారులు స్పందించి ఇరుకు రహదా రులను వెడల్పు చేసి సమస్యను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

ఎక్కడెక్కడ సమస్య ఉందంటే : పట్టణంలో ముత్యాలపాడు బస్టాండు, పెద్దమకానం వరకు నిత్యం వాహనాల రద్దీ నెలకొం టోంది. ఈ దారివెంట పశుగ్రాసం ట్రాక్టర్లు, ధాన్యం లారీలు అధిక సంఖ్యలో రావడంతో నిత్యం గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోంది. పట్టణంలోని మెయిన్ బజార్ నుంచి పాత బస్టాండుకు వెళ్లే రహ దారిలో రహదారికి ఇరువైపులా ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాలు అధికంగా నిలిపి ఉంచుతుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, రేనాటి సూర్యుడుగా కొలవబడే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం కోసం చేసిన త్యాగనిరతిని డిఆర్ఓ రాము నాయక్ కొనియాడారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెడ్డి సేవా సంఘం ప్రతినిధులు రామకృష్ణారెడ్డి, మనోహర్ రెడ్డి, తిరుపం రెడ్డి, సాయిరాం రెడ్డి, శివకుమార్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. సాంప్రదాయ వ్యవసాయ వ్యవస్థలో బ్రిటిష్ వారు చేసిన మార్పులకు వ్యతిరేకంగా నరసింహారెడ్డి నిరసన తెలిపారన్నారు. 1806 నవంబర్ 24న కర్నూలు జిల్లాలోని రూపన గుడిలో జన్మించి స్వాతంత్ర సాధన కోసం బ్రిటిష్ పాలకులతో వ్యతిరేకంగా పోరాటం చేసి 1847 ఫిబ్రవరి 22న వీరమరణం పొందారన్నారు.

మొక్కుబడిగా.. సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి అధ్యక్షణలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. శనివారం ఉదయం 11:50 నిమిషాలకు ఎంపీడీవో వరప్రసాద్ రావు ఆధ్వర్యంలో ప్రారంభమైన సమావేశంలో మండల స్థాయిలోని వివిధ శాఖల కుచెందిన అధికారులు వారి ప్రగతిని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వరప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం ప్రారంభమైనందున గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో ఎస్సీలు ఎస్టీలకు మంజూరైన గృహాలు వివిధ దశల్లో ఉన్నప్పటికీ బేస్ మెంట్ వేసుకొని మధ్యలో నిలిచిపోయిన వాటికి ప్రస్తుతం లబ్ధిదారు లు ఇల్లును నిర్మించుకుంటే ప్రభుత్వం ఇచ్చే 1,80,000 తో పాటు అదనంగా 75000 ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే బీసీలకు 50వేల రూపాయలు ఇస్తుందని తెలిపారు. కావున గ్రామంలో నిలిచిపోయిన గృహాలను త్వరగా నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వల్లంపాడు సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ కత్తి సురేష్, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు సీపీఐ వినతి

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని కొత్త బానగచెర్ల ,పాతపానకచర్ల, గుండాలనట్టు గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని శనివారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావే శ భవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు, సి పి ఐ మండల కార్యదర్శి సుధాకర్ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ మూడు గ్రామాల్లో దాదాపు 150 మంది ఇళ్ల స్థలాలు లేని నిరుపేదల గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని వారికి తక్షణమే ఇల్లా పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. గత 20 సంవత్సరాల నుండి ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు మూడు గ్రామాలకు చెందిన వాళ్లు సర్వే నెంబర్ 465/డీలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని ఇళ్ల పట్టాలు కావాలని అనేక రూపాల్లో గత ప్రభుత్వ హాయంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగించారని అయినా కూడా స్పందించడం లేదని తక్షణమే నిరుపేదలైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అనంతరం పక్కా గృహాలు నిర్మించాలని వారు ఎమ్మెల్యేని కోరారు. ఈ విషయంపై తాసిల్దారు తో విచారణ జరిపించి లబ్ధిదారులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

ఘనంగా సైన్స్ కార్నివల్ ఫెస్ట్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం నబినగర్ నందు గల రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నిర్వహించిన సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమానికి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ చిన్నారుల మెదడుల్లో శోధించు - సాధించు అనే తత్వాన్ని పెంపొందిస్తూ విజ్ఞానం ద్వారా శోధనలు చేస్తూ, భవిష్యత్‌ను నిర్మించుకునేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. సైన్స్ ఫెస్టులో విద్యార్థులు వివిధ విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులను రూపొందించి, వాటి ప్రాముఖ్యతను స్వయంగా వివరించడం ఎంతో అభినందనియమన్నారు. అనంతరం ఫిరోజ్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ యాకుబ్, కరెస్పాండంట్ ఇషాక్ వలి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు విశిష్ట సంఖ్యతోనే ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర - కొత్తపల్లి : గ్రామాల్లో ఉన్న రైతులు రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేష్ తెలిపారు. శనివారం మండలంలోని దుద్యాల గ్రామంలో మినుము పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు విశిష్ట సంఖ్య తోనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. మినుములో పల్లా తెగుళ్ల పై జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.

గిరిజన కాలనీని ఐటీడీఏలో చేర్చాలి

విశాలాంధ్ర - మహానంది : మండలంలోని అబ్బీపురం గిరిజన కాలనీలో మౌలిక వసతులు కల్పించి ఐటీడీఏలో చేర్చాలని బుక్కాపురం గ్రామ ప్రజలకు రోడ్డు పోరంబోకులో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో మండల తహాశీల్దార్ కార్యాలయం నందు ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సీపీఐ మండల కార్యదర్శి ఆర్.సామేలు, అబ్బీపురం శాఖ కార్యదర్శి లక్ష్మయ్య, సిపిఐ సహాయ కార్యదర్శి దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అబ్బీపురం గ్రామ గిరిజన కాలనీని ఐటీడీఏ లో చేర్పించి మౌలిక వసతులు కల్పించాలని అనేకసార్లు అధికారులకు అధికార పార్టీ నాయకులు విన్నవించిన ఏమాత్రం కదలిక లేకపోవడంతో శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి గిరిజన కాలనీ సందర్శించి గిరిజన సమస్యలను పరిస్కారం చేసి కాలనీని ఐటీడిఏ చేర్చాలని, బుక్కాపురం గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు వందలాదిమంది ఉన్నారన్నారు. గతంలో రోడ్డు పోరంబోకు స్థలంలో ప్రస్తుత శాసనసభ్యులు తమ హయాంలోని ఇళ్ల స్థలాలు పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని గౌడ్ సెంటర్ నందు శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ఆకుల సలాం మరియు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. శీతాకాలం నుండి వేసవి కాలంలోకి అడుగుపెడుతున్న వేళ దహ ప్రీతి తీర్చేందుకు ఈ యొక్క చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఆత్మకూరు మండల టిడిపి అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారవేత ఆకుల సలాం మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహం తీర్చాలనే ఆలోచనతొ మన నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి అన్న ఈ చలివేంద్రాన్ని ప్రారంభించమని చెప్పడం చాలా సంతోషకరమైన విషయమని ప్రజల దాహం తీర్చే మన బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నకు ఆ ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వంగాల శివరాం రెడ్డి, అద్దలాపురం భాష, రామ్మూర్తి, జనసేన నాయకులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

శాంతిరాంలో.. రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-పాణ్యం : స్థానిక శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, శాంతి రాం మెడికల్ కళాశాల అండ్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సుబ్రహ్మణ్యం తెలిపారు. రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే నిస్వార్థ చర్య దీనివల్ల అవసరమైన వారికి సమయానికి రక్తాన్ని అందచేయవచ్చున్నారు. రక్తంలో ఇనుము స్థాయిని హృదయ సంబంధిత వ్యాధులను నియంత్రించడానికి రక్తదానము ఎంతో అవసరమని, యువతలో మానవతా విలువలు పెరుగుతాయని తెలియజేశారు. ప్రస్తుత దినాలలో కిడ్నీ డయాలసిస్, యాక్సిడెంట్స్ ఇతరత్రా వ్యాధుల ద్వారా బాధపడుతున్న వారికి మా కళాశాల తరపున రక్తదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ సురేష్, వైద్య సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మహిళ మృతిపై విచారణ : డీఎస్పీ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని గోరుమానుపల్లి గ్రామంలో వేధింపులకు తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన మహిళ మృతిపై ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ విచారణ చేపట్టారు. శనివారం ఆయన సిఐ రమేష్ బాబు తో కలిసి గోరుమాంపల్లి గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యుల నుండి విచారించి వివరాలను సేకరించారు. గ్రామానికి చెందిన నర్ర సునీత (20) ఈనెల నాలుగో తేదీన భర్త శ్రీనాథ్ మామ శ్రీనివాసుల వేధింపులకు తాళలేక గడ్డి మందు తాగడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ కోలుకోలేక ఈనెల 20వ తేదీన మృతి చెందింది. సునీత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు డీఎస్పీ విచారణ చేశారు. ముద్దాయిల ఇంటిని కూడా పరిశీలించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-అవుకు : స్థానిక ఆదర్శ పాఠశాలలో 2025-2026 విద్య సంవత్సరానికి సంబంధించి ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ హేమీమా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుర్తింపు పొందిన ఏదైనా పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 25వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఓసి,బిసి విద్యార్థులు 01-09-2013 నుండి 31-8-2015 మధ్య జన్మించి ఉండాలని, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 01-09-2011 నుండి 31-08-2015 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఓసి,బిసి విద్యార్థులు 150 రూపాయల,ఎస్సీ ఎస్టీ విద్యార్థులు రూ.75 ఫీజు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 4న ఆదర్శ పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో నిర్వహించినట్లు తెలిపారు.

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని రుద్రవరం రాస్తావైపు ఉన్నటువంటి ఏపీ మోడల్ స్కూల్లో 6 వ తరగతి ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రాత్ బేగం తెలిపారు. ఆరవ తరగతి ప్రవేశాలకు ఎంట్రన్స్ పరీక్ష ఉన్నదని 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా, ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన లభిస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు. 2025 - 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 20వ తేదీన ఎంట్రెన్స్ పరీక్ష ఉన్నదని. ఈనెల 25వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసి, బీసీలకు 150 రూపాయల రుసుము ఎస్సీ ఎస్టీలకు 75 రూపాయల ఫీజు చెల్లించి ఏదైనా ఆన్ లైన్ నెట్ సెంటర్లో లేదా స్మార్ట్ ఫోన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న సర్టిఫికెట్ లను స్థానిక ఆదర్శ పాఠశాలలో అందించాలన్నారు. మరిన్ని వివరముల కొరకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్ బేగం 9490117206. నెంబర్ కు పోన్ చేసి ప్రవేశాల వివరాలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

శిథిలావస్థకు చేరిన భవనాన్ని కూల్చిన అధికారులు

విశాలాంధ్ర - బనగానపల్లె: జిల్లా కలెక్టర్, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు శిథిలావస్థకు చేరిన భవనాన్ని అధికారులు జెసిబి సహాయంతో నెలమట్టం చేశారు. శనివారం గ్రామపంచాయతీ ఈవో సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఓల్డ్ ఈవో క్వార్టర్స్ భవనం శిథిలావస్థకు చేరుకొని అక్కడినుంచి విష సర్పాలు వస్తుండడంతో విషయాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారి ఆదేశాల మేరకు భవనాన్ని కూల్చడం జరిగిందని తెలిపారు.

పూర్తి సహకారం అందిస్తాం : ఎంపీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్, భారతదేశ వ్యాప్తంగా ఇమ్యూనేజేషన్, డిసిజ్ సర్వేలెన్స్‌లో డబ్ల్యూహెచ్ఓ చేపట్టే కార్యక్రమాలు విస్తరించాలని, కేంద్ర ప్రభుత్వం డబ్ల్యూహెచ్ఓ సేవలకు పూర్తి సహకారం అందిస్తుందని ఎంపీ,లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రం వద్ద ఉన్న ఎంపీ కార్యాలయంలో డబ్ల్యూహెచ్ఓ అధికారుల బృందం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ గ్రామాలకు,అడవుల్లోని చెంచు బిడ్డలకు డబ్ల్యూహెచ్ఓ సేవలు విస్తరించాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారం మీ సేవలకు ఉంటుందని, తన సహకారం కూడా ఉంటుందని ఎంపీ శబరి హామీ ఇచ్చారు. జిల్లాలో డబ్ల్యూహెచ్ఓ సేవలకు తన సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి డాక్టర్ సందీప్ పాటిల్, గుంటూరు ఎస్ఎంఓ డాక్టర్ భవాని, కర్నూలు ఎస్ఎంఓ డాక్టర్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ : డీఎల్‌పీవో

విశాలాంధ్ర-వెలుగోడు : పట్టణంలో శనివారం ఆత్మకూరు డిఎల్పిఓ సూర్యనారాయణ, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి ఒకటో సచివాలయంను తనిఖీ చేశారు. పి4సర్వే అనగా పబ్లిక్ పీపుల్ ప్రైవేట్ పార్టిసిపేషన్ సర్వేను తనిఖీ చేసి, సచివాలయం సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో కార్యదర్శి సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

LOST OF PASSPORT

Lost my original INDIAN PASSPORT No. A3616637, date. 26/08/1997, Issued at HYDERABAD and Expiry date 25/08/2007. The said lost of my Passport while going to Xerox Center Travel Near byrmal street, Nandyal, date 20/12/2024, if any one founded send to BONTHALA SAIFULLAH, H.NO : 18-47-B, Bonthala Veedhi, Nandyal, Cell No 9490211474.

విద్యుధాగాతంతో ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్ధం

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలోని చెన్నకేశవస్వామి దేవాలయం వీధిలో నరసింహకు చెందిన ఇల్లు విద్యుత్ సర్క్యూట్‌తో శనివారం దగ్ధం కావడంతో ఇంటి లోని వస్తువులన్నీ కాలి బూడిద య్యాయి. వెలుగోడు పట్టడానికి చెందిన నరసింహ గ్యాస్ ఆటో తోలుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు బయట పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు. ఈ ప్రమాదంలో బాధితునికి సంబంధించిన కొంత నగదు, బట్టలు, ఫర్నిచర్, ఫ్రిడ్జ్, పాపకు సంబంధించిన వైద్య రిపోర్టులు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఇతర సామాగ్రి కాలిపోయినట్లు బాధితులు వాపోయారు. బాధితుడు రెవిన్యూ సిబ్బందికి సమాచారం అందించగా గ్రామ రెవిన్యూ అధికారి అన్వర్, వేణుగోపాల్ శర్మ, సురేష్ రెడ్డి ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలించారు. నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు అందిస్తామని తెలిపారు. సుమారు లక్ష రూపాయల వరకు నష్టము జరిగినట్లు బాధితుడు తెలిపారు. ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు అధికారులను కోరారు.

ఇంటింటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఇంటింటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వైద్యాధికారిని కావ్య అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షల్లో భాగంగా బీపీ ,షుగర్, ప్రత్యేకంగా క్యాన్సర్ పరీక్షలను చేయడం జరుగుతుందన్నారు, ఈ వైద్య పరీక్షల ఆధారంగా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరుగుతుందని అన్నారు. అలా గుర్తించిన వారిని మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం వారిని జిల్లా కేంద్ర వైద్య కేంద్రానికి తరలించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆమె వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

మద్యం మత్తులో దుర్ఘటన

మోటార్ సైకిల్ ఢీ కొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మద్యం మత్తులో దినేష్ రెడ్డి అనే వ్యక్తి అధిక వేగంతో బైక్‌ను ఢీకొనడంతో నిండు ప్రాణం బలి అయింది. నంద్యాల పట్టణం టేక్కే మార్కెట్ యార్డ్ సమీపంలో శుక్రవారం రాత్రి 9:30 గంటలకు స్టాంప్ వెండర్‌గా పనిచేసే శంకర్ (45) బైకుపై ఇంటికి తిరిగి వెళుతుండగా మద్యం మత్తులో దినేష్ రెడ్డి మరో ఇద్దరూ బైకుపై అధిక వేగంతో వచ్చి ఢీకొట్టారు. శంకర్ బండిపై నుండి బలంగా కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానిక ప్రజలు హుటాహుటిన శంకరును నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా శనివారం తెల్లవారుజామున 5:30కు కోలుకోలేక మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వేసవిలో నీటి కష్టాలను అధిగమించేందుకు కృషి

విశాలాంధ్ర - శిరివెళ్ల : వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడి సమస్యను సవాల్‌గా స్వీకరించి నీటి కష్టాల నుండి ప్రజలు అధిగమించేందుకు గ్రామపంచాయతీలో సమస్యను అధిగమించేందుకు కృషి చేస్తామని శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు. కోటపాడు గ్రామంలోని గిరిపురం బీసీ కాలనీలో మరమ్మత్తులకు గురైన బోరింగ్ చేతి పంపును ఆర్డబ్ల్యూఎస్ అధికారుల మెకానిక్‌ల సహకారంతో మరమ్మతులు పూర్తిచేసి కాలనీ ప్రజలకు నీటి సౌకర్యం కల్పించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి వనరులను ప్రజలకు వినియోగం లోకి తెచ్చి నీటి ఎద్దడిని అధిగమించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మనోహర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కలిసికట్టుగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా అభివృద్ధికి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసికట్టుగా పనిచేద్దామని ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రం ఎంపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఎంపీ డాక్టర్ శబరి మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలు వమ్ముచేయకుండా, సమస్యలు పరిష్కరించేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు ఉమ్మడి ప్రణాళికతో ముందుకు సాగుదామన్నారు. ప్రతి పథకం అమలు, నామినేటెడ్ పదవుల్లో బీజేపీ, జనసేనకు 5శాతం అమలు చేయాల్సిందేనని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఉమ్మడి పార్టీ సమావేశాలు కూడా నిర్వహించడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ రెడ్డికి డాక్టరేట్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన కె.వి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల సెక్రటరీ జి.శ్రీకాంత్ రెడ్డి డాక్టరేట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. ఆళ్ళగడ్డ పట్టణానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి రాజస్థాన్ లోని అల్వార్ సన్రైజ్ విశ్వ విద్యాలయం గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మనీష్ కుమార్ సింగ్ పర్యవేక్షణ లో ఫ్లూయిడ్ డైనమిక్స్ లో "ఎంహెచ్డి ఫ్లో ఆఫ్ ఏ విస్కో- ఎలాస్టిక్ ఫ్లూయిడ్ ఓవర్ యాన్ అన్బౌండెడ్ రొటటింగ్ పోరస్ ప్లేట్ విత్ హీట్ సోర్స్ పోరస్ మీడియం" అనే అంశంపై విస్తృతమైన పరిశోధన చేయడంతో పీహెచ్డి డిగ్రీని పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డిని ప్రిన్సిపాల్, విద్యాసంస్థల డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తూ పరిశోధన పై మక్కువతో ఈ అంశంపై పరిశోధన చేశానని తనకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

విద్యతో పాటు తల్లిదండ్రులను గౌరవించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : విద్యతోపాటు తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం అలవాటు చేసుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని శ్రీ చైతన్య హై స్కూల్ ఏజీఎం సురేష్ ప్రిన్సిపల్ దీప విద్యార్థులకు సూచించారు. పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూల్లో శనివారం స్మార్ట్ లివింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ బ్లూమ్ కు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి వారికి విద్యార్థుల చేత పాదపూజ జరిపించారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు ప్రతిఘటన గురువులతోపాటు తల్లిదండ్రులను పెద్దలను గౌరవించి వారి ప్రేమ అభిమానాలు పొందాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల గౌరవంగా కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఉమామహేశ్వరరావు, ఏవో గోపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఐదు లక్షలతో క్రీడా ప్రాంగణాలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో రూ.5లక్షలు నూతనంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న విద్యార్థులను క్రీడారంగంలో తీర్చిదిద్దేందుకు పిఎం శ్రీ పథకం కింద మంజూరైన ఐదు లక్షల రూపాయలతో కబడ్డీ, కోకో, వాలీబాల్,లాంగ్ జంప్ క్రీడలకు సంబంధించిన నూతన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

కన్నుల పండుగ గ్రామోత్సవం

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన శనివారం నాడు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లు మయూరవాహనపై భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం అక్క మహాదేవి అలంకరణ మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి అలంకరణ పూజలను ఆలయ అర్చక స్వాములు పూర్తి చేశారు. సాయంకాలం మహా మంగళహారతులు ఇచ్చి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వేద మంత్రోచ్ఛరణల నడుమ మంగళ వాయిద్యాలు నడుమ ఆలయ రాజగోపురం గుండా గ్రామోత్సవానికి తోడుకొని వచ్చారు. ఈ గ్రామోత్సవం విద్యుత్ దీప కాంతుల నడుమ బేరీనాదాల నడుమ కళాకారులు కోలాటాలు విన్యాసాలు డప్పు వాయిద్యాలు భక్తుల శివనామ నామస్మరణతో శ్రీశైలం మాడవీధుల్లో ఎంతో వైభవంగా కన్నుల పండగ గ్రామోత్సవం ముందుకు సాగింది. ఈ గ్రామోత్సవం రాజగోపురం గుండా బయలుదేరి గంగాధర మండపం నంది మండపం బయలు వీరభద్ర స్వామి గుడి మరల రాజగోపురం గుండా ఆలయంలోనికి ప్రవేశించి గ్రామ ఉత్సవం ముగుస్తుంది. ఈగ్రామోత్సవంలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని శివ స్వాములు శివ భక్తులు ఆధ్యాత్మిక భావనకు లోనైనారు ఉత్సవమూర్తులకు అడుగడుగునా కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు. ఈ విశేష కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు దంపతులు ఆలయ అధికారులు అర్చక వేద పండిత అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆదివారం నాడు భక్తులకు రావణ వాహన సేవలో స్వామి అమ్మవార్లు దర్శనమివ్వనున్నారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

వేదవతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

- ఎన్నికల హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలి
- పశ్చిమ ప్రాంతంలో వలసలను నివారించాలి
- ఆస్పరిని ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - ఆస్పరి : ఈనెల 28వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టబోయే 2025%-%26 రాష్ట్ర బడ్జెట్ ల్లో వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి 1000 కోట్లు నిధులు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం, జిల్లాలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం, జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు అభివృద్ధి ప్రభుత్వాలు, పాలకులు పుణ్యమా అని ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు త్రాగు, సాగునీరు అందించేందుకు 8 టిఎంసిలతో వేదవతి రిజర్వాయర్ నిర్మిస్తే ఈ ప్రాంతం శాశ్యశామలం అవుతుందని సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు, పాదయాత్రలు, ధర్నాలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లితే 2018లో వేదవతి రిజర్వాయర్‌ను చేపడతామని కోడుమూరులో చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే గత ఎన్నికల సమయంలో చంద్రబాబు జిల్లాలో పర్యటించిన సందర్భంలో పెండింగ్ లో ఉన్న వేదావతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని, 8 టీఎంసీల సామర్థ్యంతో వేదావతి ప్రాజెక్టు నిర్మాణం చేసి బాపూరం, మొలగవల్లి దగ్గర రెండు రిజర్వాయర్లు నిర్మించి 80 వేల ఎకరాలకు సాగునీరు, 200 లకు పైగా గ్రామాలకు త్రాగునీరు అందిస్తామని చంద్రబాబు స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. నీ మాటలు నమ్మిన జిల్లా ప్రజలు ఓట్లు వేసి గెలిపించారన్నారు. అయితే అధికారం చేపట్టి తొమ్మిది నెలలు కాలమైందన్నారు. ప్రస్తుతం ఈ నెల 28న కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి రాష్ట్ర బడ్జెట్ ను ఆర్థిక మంత్రి ప్రవేశ పెడుతున్నారని ఈ సమావేశాల్లోనే వేదావతి ప్రాజెక్టుకు 1000 కోట్లు నిధులు కేటాయించి, పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వేదవతి ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు ఎకరాకు 20 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, ఈ ప్రాంతంలో కరువును పారదోలాలని, వలసల నుండి ఆలూరు నియోజవర్గాన్ని కాపాడాలంటే వేదవతి ప్రాజెక్టు నిర్మాణమే ఏకైక మార్గమన్నారు. ఏలాంటి నీటి వనరులు లేని ఆస్పరి మండలాన్ని ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలని గిడ్డయ్య కోరారు. వేదవతి ప్రాజెక్టుకు వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జిల్లా, నియోజకవర్గంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సీనియర్ నాయకులు బంట్రోతు శీను, మారెన్న, వెంకటేష్, బాబు, మల్లేష్, రామకృష్ణ, హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అక్రమకేసులు ఎత్తివేయాలి

2025 ఏపీయూడబ్ల్యూజే డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఏపీయూడబ్ల్యూజే 2025 డైరీని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఐపీఎస్ ఆవిష్కరించారు. శనివారం ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఎస్పీ చాంబర్‌లో డైరీ ఆవిష్కరణ చేయించారు. ఈ సందర్భంగా పత్తికొండలో ఇటీవల జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని , జర్నలిస్టులు, పోలీసుల మధ్య సృహృద్భావ వాతావరణం ఉండేలా చూడాలని జర్నలిస్టు నాయకులు ఎస్పీని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ మాట్లాడుతూ జర్నలిస్టులపై పెట్టిన కేసుపై తాను విచారణ చేసి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ.నాగరాజు, కే.శ్రీనివాసులుగౌడ్, ఐజేయూ నాయకులు నాగరాజు, కొండప్ప, జిల్లా కోశాధికారి అంజి, శివకుమార్, మధు, మస్తాన్, కరుణాకర్‌రెడ్డి,అశోక్‌గౌడ్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

రాజీవ్ గృహకల్పకు మరమ్మతులు చేపట్టాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : శిధిలావస్థకు చేరుకున్న రాజీవ్ గృహకల్ప భవనాలకు మరమ్మతులు చేయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్పను సందర్శించారు. అనంతరం రాజీవ్ గృహకల్పనలో నివాసాలు ఉంటున్న ప్రజల చేత సంతకాలం సేకరణ నిర్వహించారు. ఈ కారన్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ మొదటిసారి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో నిర్మాణం చేయడం జరిగిందన్నారు. రాజీవ్ గృహకల్పను నిర్మాణం చేసి 20 సంవత్సరాలు కూడా గడవకముందే శిథిలావస్థకు చేరాయలన్నారు.భవనాలు పూర్తిగా పెచ్చులు ఊడిపోయి ఎప్పుడు కింద పడిపోతాయో తెలియని పరిస్థితిలో శిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. దీంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రాజీవ్ గృహకల్ప మొత్తం కూడా రోడ్లు వేసి మురికి కాలువలు ఏర్పాటు చేయకపోవడం వలన వర్షపు నీళ్లన్నీ పునాదులు లోకి వెళ్లడం పిల్లర్లన్నీ కూడా తుప్పు పట్టి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నయన్నారు. రాజీవ్ గృహకల్పను నాసిరకంగా నిర్మాణం చేసిన ఆనాటి కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని తక్షణమే రాజీవ్ గృహకల్ప వాసుల ందరికీ వ్యక్తిగతంగా ఇండ్ల నిర్మాణం చేసి పేద ప్రజలకు అందించాలని కోరారు. సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈనెల 24న అమరావతిలోని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి గొలుసు పార్థసారథి కలిసి రాజీవ్ గృహకల్ప వాసుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాజీవ్ గృహకల్ప వాసులకు న్యాయం జరిగేదాకా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోలం శ్రీనివాసరావు రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి రామాంజి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ ,ఎన్ పద్మావతి ,చంద్ర ,నాగేష్ స్వామి ,రాజీవ్ గృహకల్ప ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు అందరికి ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలోని 16వ వార్డులో ఇంటిస్థలం కోసం దరఖాస్తులు చేసుకున్న ప్రతి పేద వారికి ఇంటిస్థలం మంజూరుచేయాలని సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ మహేష్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నగరంలోని బుధవారపేట వాసులకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వ రుణ సాయం చేయాలన్నారు. సిమెంటు ,స్టీలు ,ఇసుక, ఫ్రీగా ,ప్రభుత్వమే సప్లై చేయాలన్నారు. పేదలందరికీ ఇళ్లు సాధించేంత వరకు పోరాటం చేస్తామని కచ్చితంగా ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదోడికి ఎలాంటి షరతులు లేకుండా స్థలాలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. అనంతరం 37వ సచివాలయం వీఆర్వోకి ఇంటి స్థలాల అప్లికేషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి ఎం.బిసన్న, బుధవారపేట వాసులు కల్పన ,చాముండేశ్వరి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి త్యాగం మరువలేనిది

జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య..

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిదని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు. శనివారం ఉదయం 178వ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాలు లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గొప్ప స్వాతంత్ర సమరయోధుడు, గొప్ప విప్లవకారుడు అన్నారు. సమాజం కోసం పని చేయాలనే స్ఫూర్తిని ఇలాంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అతను కర్నూలు వాసి అవడం మనందరికి గర్వ కారణమన్నారు. అంతకుముందు కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్యలు స్థానిక క్యాంప్‌లో ఉన్న ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, డీఎంహెచ్వో శాంతి కళ, పర్యాటక శాఖ అధికారి విజయ, మెప్మా పీడీ నాగ శివలీల, ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - కర్నూలు : నేడు జరిగే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసి అభ్యర్థులకు న్యాయం చేయాలనీ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు శ్రీరాములు, కె.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం సీఆర్ భవన్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన గ్రూపు 2 పరీక్షల్లో పోస్టర్‌లో జరిగిన తప్పిదాలను సరిచేసి మరొకసారి గ్రూప్-2 పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. రోస్టర్ లోపాల కారణంగా అనేక మంది అభ్యర్థులకు అన్యాయం జరిగిం దని, ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. ప్రస్తుత పరీక్షా విధానంలో అనేక తప్పిదాలు చోటుచేసుకున్నాయని, వాటిని పరిశీలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్2 అభ్యర్థులు తీవ్ర ఆందోళన చేస్తా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం, ఏపీపీఎస్సీ చైర్మన్ స్పందించకుండా పరీక్షలు నిర్వహించి తీరుతామని చెప్పడం అభ్యర్థులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోస్టర్ అమలు చేయడం వల్ల, కొంతమంది అర్హత ఉన్న అభ్యర్థులు అన్యాయానికి గురయ్యారన్నారు. ఏండ్ల తరబడి ఈ నోటిఫికేషన్ కోసం ఎదురుచూసి ఎగ్జామ్ రోస్టర్‌లో తప్పులు ఉన్నప్పటికీ వాటిని సరి చేయకుండా ఎగ్జామ్ నిర్వహిస్తాం అనడం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడమే అవుతుందని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి నగర కార్యదర్శి బీసన్న, నగరనాయకులు చంటి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇటుకల బట్టీలు తొలగించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : నియోజవర్గంలో ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఇటుక బట్టీల వల్ల వచ్చే మట్టి, దుమ్ము, ధూళి, కాలుష్యం, వల్ల వాహనదారులకు ప్రమాదాలు జరిగి ప్రాణాలు వదులుతున్నారని, కాబట్టి తక్షణమే జాతీయ రహదారి పక్కనున్న ఇటుకుల బట్టీలను తొలగించాలని శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినూత్నంగా కళ్ళు గంతులు కట్టుకుని నిరసన ప్రదర్శనతో సోమప్ప సర్కిల్లో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మగూరుడు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శు నరసింహరెడ్డి,విజేంద్ర తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 167 జాతీయ రహదారి ప్రధాన రహదారి అయినా చిన్నాపురం,ముగితి,మంత్రాలయం, ముగితి ఫారం,కోసిగి, ప్రధాన రహదారి కర్నూల్ రోడ్డులో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుకుల బట్టిల వల్ల మట్టి కల్లుకు దుమ్ము ధూళి పడుతున్న పట్టించుకునే నాధుడు లేరని, ఈవిషయంపై అనేకసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఏం మాత్రం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

యజమానులను శిక్షించాలి : ఇటుకల బట్టీలో 8 మంది కూలీలపై మరణాలపై సమగ్ర విచారణ జరిపించి యజమానులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటుకుల బట్టిలో పనిచేయడానికి ఇతర రాష్ట్రాల నుండి ఒప్పంద కూలీలను తీసుకొచ్చి వారికి కనీస సౌకర్యాలు కల్పించకుండా 24 గంటల పాటు పనిచేసే పద్ధతిలో కూలీలతో పనిచేయిస్తున్నారని, వెంకటగిరి ముగితి ఫారం బోడబండ తదితర ప్రాంతాల బట్టీలలో గతంలో ప్రమాదాలు గురై పలువురు మృతి చెందారని వారి మృతి పై సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన బట్టి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు సంబంధిత అధికారులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కేసి జబ్బర్, మాలిక్, మల్లికార్జున గౌడ్, నరసింహులు, లోకేష్, శివకృష్ణ, హనుమంతు, వెంకటేష్, ఆంజనేయ, ఇస్మాయిల్, నాగరాజు, భాష, మన్సూర్, రవి, వీరేంద్ర, దస్తగిరి, రఫిక్, ఖాదర్, విష్ణు, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

వలసలు నివారణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-పత్తికొండ: గ్రామాలలో వలసలు నివారణ చర్యలు చేపట్టి, ఉపాధి హామీ పథకం పనిచేసిన కూలీలకు 300 రూపాయలు వేతనం చెల్లించాలని సిపిఐ ఎంపీటీసీ సభ్యులు పెద్ద ఈరన్న డిమాండ్ చేశారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నారాయణదాసు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంపీటీసీ సభ్యులు పెద్ద ఈరన్న పలు సమస్యలపై మాట్లాడారు. పేదలు నివాసము ఉంటున్న వీకే. ఆదినారాయణ రెడ్డి నగర్ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ కింద ఉన్న కుడి, ఎడమ కాలువ పనులను పూర్తిచేసి పంట పొలాలకు సాగునీరు అందించాలన్నారు. పంట నష్టపరిహారాన్ని రైతుల ఖాతాలలో జమ చేయాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి సమస్య, పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టాలన్నారు.

కార్మికుల సమస్యలపై ఆందోళన..

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : ఈనెల 24న నగరపాలక కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికుల సమస్యలపై చేపట్టిన జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం 9వ డివిజన్ లో ఆయన కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ పలు దఫాలుగా ఆందోళనలు చేపట్టామని, అయినప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు అమలు చేయలేదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికులక సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కార్మికులు రావాల్సిన సబ్బులు, కొబ్బరి నూనె సకాలంలో ఇవ్వాలన్నారు. ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులకు నెల నెల సక్రమంగా జీతాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బాబూలాలు నాగశేషులు, అయ్యరాజు,ఏసన్న,భాస్కర్, శివలు పాల్గొన్నారు.

ప్రజలకు నిత్యవసర సరకులు అందించాలి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని ఎన్‌డియు ఆపరేటర్లు ప్రజలకు సక్రమంగా అత్యవసర సరుకులు అందించాలని తాసిల్దార్ డి నిజాముద్దీన్ ఆదేశించారు. తాసిల్దార్ కార్యాలయంలో శనివారం ఎండియు ఆపరేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 6 గంటలకే ప్రజలకు నిత్యవసర సరకులుపంపిణీ చేయాలని తెలిపారు.

ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. ఎంపీడీవో నాగరాజు స్వామి, బ్యాంకు మేనేజర్ నిరంజన్ రెడ్డి అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ వారు చెప్పిన వారికి బీసీ కార్పొరేషన్ యూనిట్లను కట్టబెడుతున్నారని ఆరోపించారు. వీరు నిరుద్యోగ యువ తకు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంపీడీవో మండలంలో ఎన్నో సమస్యలు ఉన్నా తనకు పట్టనట్టుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వానికి బీసీల ఓట్లు కావాలి గానీ పథకాలను మాత్రం దూరం చేస్తున్నారని విమర్శించారు. సీఎం బీసీ కార్పొరేషన్‌లో అవకత వకలకు తావు లేకుండా చూడాలని చెపుతుంటే ఇక్కడి అధికారులు మాత్రం రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ నిరుద్యోగలను మోసం చేస్తున్నారన్నారు. బీసీ కార్పొరేషన్ నిధులు అసలైన నిరుపేద నిరుద్యో గులకు మంజూరు చేయాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌ని సస్పెండ్ చేయాలి

- మెనూ ప్రకారం భోజనం పెట్టాలి
- విద్యార్థునిలకు రక్షణ కల్పించాలి
- విద్యార్థి సంఘాల డిమాండ్..

విచారణ ఏమైందో..?

హాస్టల్ విద్యార్థుల ఆకలి కేకలపై ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విచారణకు వచ్చిన కర్నూల్ జీసీడీవో స్నేహలత భోజనశాలను పరిశీలిస్తుండగా క్రిష్ణగిరి పాత్రికేయలు ఫోటోలు తీయడానికి వెళ్తే మీకు పర్మిషన్ లేదని వెనక్కి పంపించారు. గుట్టుచప్పుడైన విచారణ విద్యార్థులకు న్యాయం జరుగుతుందా లేక అన్యాయం జరుగుతుందా ఎదురు చూడాలి.

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : ఇష్టం వచ్చినట్లు మెనూ పాటిస్తూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల కుమార్‌నీ, హాస్టల్ వార్డెన్ సుజాతను వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎరుకల రాజు, ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు హనుమంతు, బీఎస్పీ నాయకులు భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం అధికారులు తనిఖీలో భాగంగా పత్రికలలో వచ్చిన కథనం మేరకు విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం ఆదర్శ పాఠశాలను సందర్శించి హాస్టల్ విద్యార్థులతో మాట్లాడారు అనంతరం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం కాకుండా ప్రిన్సిపల్, వార్డెన్ వారికి ఇష్టం వచ్చిన మెనూ పెడుతూ విద్యార్థినిల ఆరోగ్యాలపై, ఎదుగుదలపై చెలగాట మాడుతున్నారని వారు విమర్శించారు. మెనూ ప్రకారం శనివారం ఉదయం టిఫిన్ పూరి, చపాతి ఉండగా పొంగల్ చేశారు. పిల్లలు సరిగా తినలేదు రెండు డబ్బాలకు మిగిలింది పందులకు పంపించాలన్నారు. హాస్టల్ ఊరికి దూరంగా ఉంది హాస్టల్లో సీసీ కెమెరాలు పనిచేయట్లేదు, ప్రాకారపు గోడ లేదు రాత్రి వేళలో ఏదైనా జరుగుతే విద్యార్థినిల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. గతంలో కొన్ని సంఘటనల విషయమై ప్రిన్సిపాల్‌తో మాట్లాడితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు. ప్రిన్సిపాల్ వార్డెన్ కుమ్మక్కై పిల్లలకు అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు అన్యాయం చేసిన బాధ్యులైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విచారణకు వచ్చిన జిసిడిఓ స్నేహలతకు ఫిర్యాదు చేశామన్నారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు ఆమెకు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, సిపిఐ నాయకులు సురేంద్ర యాదవ్, మన్సూర్, చిన్నమా దులు, భాష, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివితే గొప్పగా ఎదుగుతారు

విశాలాంధ్ర - కౌతాళం : ప్రతి విద్యార్థినీ విద్యార్థి ఎంత కష్టమైనా ఇష్టంతో చదివితే అంతే గొప్పగా ఎదుగుతారని శనివారం ప్రతిభా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో పదవ తరగతి వీడ్కోలు సభలో అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, ఈఓఆర్‌డి యోగేశ్వరరెడ్డి, మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ విద్యార్థికి భవిష్యత్తులో పదవ తరగతి కీలకమైనదని విజయానికి తొలి మెట్టు పదవ తరగతి. శ్రమ నీ ఆయుధమైతే విజయం నీసొంతమని వక్తలు సూచించారు. జిల్లాలోని మారుమూల గ్రామమైనటువంటి కౌతాళం మండలంలో అక్షరాస్యత తక్కువ ఉందని ఈ గ్రామంలో కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడం ప్రతిభ యజమానానికి అభినందనీయమని ఒక పేరెంట్‌గా, ఆర్ఎంపీ డాక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజానందు అన్నారు. కరస్పాండెంట్లు కృష్ణమూర్తి, నాగేంద్ర, పాఠశాల సలహాదారుడు లక్ష్మణ చారి, కరస్పాండెంట్ సయ్యద్ దూద్ భాషా, ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి,పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, పర్యవేక్షకులు భీమేష్, జయలక్ష్మి, ఈరన్న, పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అహ్మద్‌పీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీలో... జాతీయస్థాయి సదస్సు

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల నందు మార్చి 24 , 25 తేదీలలో జాతీయస్థాయి సదస్సును 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్' వారి సహకారంతో అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జి.ఎల్లకృష్ణ నిర్వహించనున్నారు. ఈ జాతీయస్థాయి సదస్సు కు సంబంధించిన కరపత్రాలను ఇవాళ క్లస్టర్ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్. డి.వి.ఆర్. సాయి గోపాల్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి. సుబ్రహ్మణ్య కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.ఆర్ ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ డీన్ డాక్టర్ కే. నాగరాజశెట్టి,సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు అందరూ పాల్గొన్నారు.

సభ్యుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడితే సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర- ఆదోని : కౌన్సిల్ సమావేశంలో తోటి సభ్యులను కించపరిచే విధంగా, మనోభావాలు దెబ్బతినే విధంగా ఎవరైనా మాట్లాడితే అలాంటి వారిని సస్పెండ్ చేయాలని వైస్‌చైర్మన్ నరసింహులు, 36వ వార్డు కౌన్సిలర్ సందీప్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో 11 అంశాలతో కూడిన అజెండాపై చైరపర్సన్ శాంత అధ్యక్షతన సమావేశం జరిగింది. రంజాన్ మాసాన్ని దృష్టిలో వుంచుకొని పట్టణంలోని ప్రతి మసీదు ప్రాంతాలను పరిశుభ్రంగా వుంచాలని, నీటి సమస్య, వీధి దీపాల సమస్యల లేకుండా చూడాలని 5వ వార్డు కౌన్సిలర్ రఘునాథ్‌రెడ్డి, కౌన్సిలర్ హసీనాబాను, ఉస్మాన్‌బాషలు అధికారులను కోరారు. పట్టణంలో కుక్కల బెడదతో ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారని సమస్యను వెంటనే పరిష్కరించాలని వైస్‌చైర్మన్ మహ్మద్ గౌస్ అన్నారు. మున్సిపాలిటీలో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, జరిగే పనులపై ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని వైస్‌చైర్మన్ నరసింహులు అధికారులను ప్రశ్నించారు. అజెండా చదివే సమయంలో బీజేపీ మద్దతుదారు కౌన్సిలర్‌కు సంబంధించిన రెండు అంశాలను వాయిదా వేయగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ ఎవరెబ్బా సొమ్ము అని తోటి కౌన్సిలర్‌లతో మాట్లాడడంతో ఇలా మాట్లాడడం సబబు కాదని వైకాపా కౌన్సిలర్లు చైర్‌పర్సన్ పోడియం వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలో తమ వార్డులో సమస్యలపై మాట్లాడేందుకు ప్రతి కౌన్సిలర్‌కు అవకాశం ఇవ్వాలని, ఎంతో చరిత్ర కలిగిన ఆదోని కౌన్సిల్‌లో ఎన్నో పార్టీల చైర్మన్‌లు, కౌన్సిలర్లు పాలించిన మున్సిపాలిటీలో అధికార పక్షం, ప్రతి పక్షం అని లేకుండ పట్టాభివృద్ధి కోసం పాటుపడ్డారని, బీజేపీ మద్దతుదారు కౌన్సిలర్ లతితమ్మ ఎవరెబ్బా సొమ్ము అని కౌన్సిల్‌లో మాట్లాడడం సబబు కాదని 36వ వార్డు కౌన్సిలర్ సందీప్‌రెడ్డి అన్నారు. డీషిల్టేషన్‌పై మీరు చేసిన ఫిర్యాదుపై మాట్లాడాలని కౌన్సిలర్ సందీప్‌రెడ్డి చైర్‌పర్సన్‌ను కోరగా అస్సలు పని జరగని వాటికి బిల్లులు చేయమని కాంట్రాక్టర్ మాపై ఒత్తిడి తీసుకోరావడంతోనే సీఎంకి ఫిర్యాదు చేశానని సమాధానమిచ్చారు. మూడు సార్లు కౌన్సిల్‌లో డీషిల్ట్‌కు సంబంధించిన అంశాలను వాయిదా వేయడం జరిగిందని, అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే చెప్పడంతోనే కౌన్సిల్‌లో అంశాలను ఆమోదించడం జరిగిందని వైస్‌చైర్మన్ నరసింహులు, కౌన్సిలర్ సందీప్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ప్రతి షాపు దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా, రూ.30లక్షల నిధులు అవసరం వుందని ప్రజాప్రతినిధులు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ కృష్ణ కోరారు. కొంత మంది సోషల్ మీడియా సభ్యులు కౌన్సిల్‌లో జరిగే కొన్ని విషయాలను చిత్రవిచిత్రంగా చిత్రీకరించి ప్రజల్లో తీసుకెళుతున్నారని కౌన్సిలర్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, ఏసీపీ కృష్ణసింగ్, డీఈ చలపతి, ఏఓ రవిచంద్ర, ఏఈ జనార్ధన్, డెలికేషన్ ఏఈలు భువన్, పావని, ఏఎస్ఓ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 23, ఫిబ్రవరి 2025

విద్యుత్ సమస్యపై దద్దరిల్లిన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- చిప్పగిరి: గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సమస్యపై ఏకధాటిక చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు విద్యుత్తు అధికారులపై ధ్వజమెత్తడంతో ఒక్కసారిగా సర్వసభ్య సమావేశం దద్దరిల్లిపోయింది. శనివారం మండల కేంద్రమైన చిప్పగిరిలోనే మండల పరిషత్ కార్యాలయం నందు మండల అభివృద్ధి అధికారి అల్లా బకాష్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షురాలు జూటూరు హేమలత అధ్యక్షతనలో సర్వసభ్య సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో ప్రతిపాదించిన సమస్యల తో పాటు ప్రస్తుత సమస్యలపై ఆయా శాఖ అధికారులు క్లుప్తంగా వివరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా వాటర్ గిడ్ ద్వారా ప్రతి ఒక గ్రామానికి మంచి నీటిని అందించాలని ఉద్దేశంతో

పత్తికొండ, ఆలూరు నియోజకవర్గం సంబంధించి రూ.77 కోట్ల వ్యాయంతో వాటర్ గిడ్ ను ప్రవేశ పెట్టడం జరిగిందని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జున రెడ్డి తెలిపారు తెలిపారు. అలాగే సమావేశమును ఉద్దేశించి మండల ఇంచార్జ్ విద్యుత్తు ఏఈ జమ్మన్న మాట్లాడుతుండగా ఒక్కసారిగా చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసరి గోవిందురాజులు కలుగజేసుకొని గ్రామంలో విద్యుత్ తీగలకు బట్టలు ఆరు వేసుకునే దుస్థితి ఏర్పడిందని విద్యుత్ బిల్లులకు మాత్రం గ్రూపులు గ్రూపు వచ్చి బిల్లులు వసూలు చేస్తున్నారు. తప్ప గ్రామ ప్రజలకు మాత్రం నాణ్యమైన విద్యుత్తు అందించలేకపోతున్నారని విద్యుత్ అధికారిపై ధ్వజమెత్తారు. అదేవిధంగా నగర డోన గ్రామ పంచాయతీకి సంబంధించి గ్రామ చివరన 10 గృహాలకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో రాత్రి సమయాలలో ఆ గృహాల ప్రజలు బయటకు రాలేక భయం భయంతో జీవనం గడపాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం విద్యుత్ ఇన్చార్జి ఏఈ జమ్మన్న మాట్లాడుతూ విద్యుత్ సమస్య ఉన్న గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా అర్జీల రూపంలో విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకొని వస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం రెవెన్యూ , వ్యవసాయ, స్త్రీశిశు సంక్షేమ, ఆరోగ్య, విద్య, గ్రామీణ ఉపాధి హామీ, గృహ నిర్మాణ, వెలుగు శాఖలపై ఆ అధికారులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, వ్యవసాయ అధికారిని జయలక్ష్మి, వెలుగు పీఎం నాగార్జున, యు ఆర్ డి ఓ బాలన్న, ఉపాధి హామీ పథకం ఏపీవో జుబిర్ అహ్మద్, హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ, భవ్య, ఎంపీటీసీ సభ్యులు ఎల్లంకి రజిని, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం పోయిన తప్పు చేయను...కూటమి కలిపే బాధ్యత నాదే

విశాలాంధ్ర- ఆదోని క్రైం : అధికారంలో వున్నామనే అహంకారంతో నా ప్రాణం పోయిన తప్పు పని చేయనని ఆదోని జనసేన ఇన్చార్జ్ మల్లప్ప పేర్కొన్నారు. శనివారం ఓఫంక్షన్ హాల్‌లో జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లప్ప మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి దౌర్జన్యాన్ని ధైర్యంగా ఎదుర్కొని జనసేన జెండాను పట్టుకొని ఆదోని నియోజకవర్గ ప్రజలకు అండగా వున్నామని, మా నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాలను పాటించి 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్‌కి త్యాగం చేశానని, ఆదోనిలో ఎమ్మెల్యే పార్థసారధిని గెలుపు కోసం అహర్నిషలు పాటుపడిన ప్రతి జనసైనికుడు మా గుండెల్లో వున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆదోనిలో టీడీపీ-జనసేన-బీజేపీని ఒక తాటిపైకి తెచ్చేందుకు కృషి చేస్తానని, కష్టకాలంలో జనసేన జెండాను పట్టుకొని పని చేసిన ప్రతి కార్యకర్త గురించి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. కొంత వైకాపా నాయకులు లేనిపోని భూదందా ఆరోపణలు చేశారని, గత 25 ఏళ్లుగా ఏ రోజు కూడ డబ్బు కోసం ఆశపడి రాజకీయాలు చేయలేదని, ప్రజలకు సేవ చేయడమే తెలుసన్నారు. పదవుల కోసం పాకులాడలేదని, మా అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ మాటే వేదంగా పని చేశామని, రాబోవు రోజుల్లో ఆదోని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేసి చూపుతామని అన్నారు. జనసైనికులు పడుతున్న కష్టాలు నా దృష్టిలో వున్నాయని, పేద కార్యకర్తలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేయించి చట్టసభల్లో కూర్చోబెడుతామని అన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రేణువర్మ, రాజశేఖర్, తాహేర్‌వలి, తిరుమల్‌రెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

119వ జాతర మహోత్సవం.. 23న రథోత్సవం

విశాలాంధ్ర - నందవరం : కొలిచే వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ సద్గురు బండే గురువుల 119వ జాతర మహోత్సవం ఈనెల 23న ఘనంగా జరగనుంది. మండల పరిధిలోని పూలచింత గ్రామంలో వెలసిన బండే గురు గురువుల 119వ జాతర మహోత్సవాన్ని మఠం పీఠాధిపతి శంకరయ్య స్వామి చేతుల మీదుగా ఉప పీఠాధిపతి బండేగురు స్వామి, భక్త బృందం ఘనంగా జాతర నిర్వహిస్తారు. ఆదివారం బండే గురు స్వామి వారికి ఉదయాన్నే గణపతి పూజ, సుప్రభాత, రుద్రాభిషేకం, నందికోలు, భజన మంగళ వాయిద్యాలతో పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం మఠం ఉప పీఠాధిపతి బండే గురు స్వామి ఆధ్వర్యంలో స్వామివారి ప్రతిమతో మహా రథోత్సవాన్ని నిర్వహిస్తారు. స్వామి వారి జాతర మహోత్సవానికి ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో భక్తుదులు హాజరై తమ మొక్కులు చెల్లించుకుంటారు. జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర రెడ్డి హాజరు కానున్నారని, జాతర మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, అలాగే భక్తులకు 2 రోజులు పాటు మఠంలో ఉచిత అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఉప పీఠాధిపతి తెలిపారు.

ధ్రువీకరణ పత్రాలు మంజూరుపై సమావేశం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి న్యాయ సేవా సదన్, కర్నూలు నందు జనన మరణ ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ వివాహ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసే అంశాల పై రెవిన్యూ,పంచాయతీ, రిజిస్ట్రేషన్ మున్సిపల్ అధికారులతో అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లడుతూ హిందూ మ్యారేజ్ యాక్ట్ 1955 స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ 1945 ప్రకారం వివాహ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తారని తెలిపారు. కర్నూలు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ కుల ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకొన్నా 15 రోజుల లోపల మంజూరు చేస్తామని తెలిపారు. కోడుమూరు తహసీల్దార్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పల్లెలలో అయితే నెల ఆదాయం %=౦%. 10,000/- ఉంటే పట్టణంలో అయితే రూ.12,000/- ఉంటే జారీ చేస్తామని తెలిపారు. మున్సిపల్ అదనపు కమీషనర్ ఆర్.జి.వి.కృష్ణా మాట్లాడుతూ మరణ, జనన ధ్రువీకరణ పత్రాలు నమోదు చేసుకొన్నా ఏడు రోజుల్లో మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ జిల్లా ఆరోగ్య అధికారి విశ్వనాధ రెడ్డి,రిజిస్ట్రేషన్ శాఖ సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరయ్య, పంచాయతీ సెక్రటరీలు మునిసిపల్ జనన మరణ ధ్రువీకరణ కరణ అధికారులు పాల్గొన్నారు.

పారిశుద్యంపై అవగాహన అవసరం

విశాలాంధ్ర - సి బెళగల్ : పారిశుద్యంపై ప్రతి ఒక్కరికి అవగాహన చాలా అవసరమని డిపిఓ భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన సి.బెళగల్‌లో కార్యదర్శి సునీల్ రాణి, సర్పంచ్ పాండురంగన్న మరియు స్వచ్ఛ కార్మికులతో కలిసి డిపిఓ భాస్కర్ పారిశుద్యంపై ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ప్రతి పంచాయతీకి చెత్త సంపద కేంద్రాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేసి ఉన్నాయన్నారు. తడి చెత్త,పొడి చెత్త కార్మికులు ఎప్పటికప్పుడు తరలిస్తున్నారని పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వం లక్ష్యం అని ఆవిషయంలో ప్రజలు అవగాహన కలిగిఉండాలన్నారు. అనంతరం ఇంటింటికి ప్లాస్టిక్ బుట్టలను పంపిణీ చేసి పారిశుద్యంలో భాగంగా పొడి చెత్త, తడి చెత్త రకములపై కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ తో పాటు ఈ ఓ ఆర్ డి ఈశ్వరయ్య స్వామి, సి బెళగల్ సర్పంచ్ పాండురంగన్న, పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

అధికారులపై ఆగ్రహం : ఎంపీపీ

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ నారాయణదాసు, తహసిల్దార్ ఎంఎ. రమేష్‌లు అన్నారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నారాయణదాసు అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశాలకు అధికారులు హాజరు కాకపోతే ఎలా అని, సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావలసిన సమావేశం 11:30 అయినా ప్రారంభం కాకపోవడంతో పలువురు ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సువర్ణ లత, వైస్ ఎంపీపీ లు బలరాముడు, రంగమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - సి.బెళగల్ : బీసీ కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి 25వ తారీఖున అనగా మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని సూపరిండెంట్ శ్రీనివాసులు తెలిపారు. బీసీ కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు మరియు జాయింట్ ఐడెంటిఫికేషన్ నిర్వహించడం జరుగుతుందని ఈ ఇంటర్వ్యూలకు వచ్చే దరఖాస్తుదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు మాత్రమే తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ (రేషన్ కార్డు, ఆధార్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్ మరియు బ్యాంకు పాస్ బుక్)లను అధికారుల పరిశీలన కొరకు తీసుకురావాలని అలాగే ఒక సెట్ జిరాక్స్ ను కార్యాలయంలో సమర్పించాలని ఇంటర్వ్యూకు హాజరుకాని అభ్యర్థులను ఎంపిక చేయడం జరగదని తెలిపారు. ఈసమాచారమును పంచాయతీ కార్యదర్శులు దండోరా వేయించి దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

రోడ్లు వేయని అధికారులను తొలగించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు నియోజవర్గ పరిధిలోని మిడుతూరు మండలం 49 బన్నూరు గ్రామం దళిత వాడలో మెయిన్ రోడ్డు వేయని అధికారులను తొలగించాలని ఎం సిపిఐ యు జిల్లా నాయకులు లాజరస్ డిమాండ్ చేశారు. శనివారం ఓర్వకల్ నుండి చౌట్కూరు 49 బన్నూరు మీదుగా మిడుతూరు నందికొట్కూరు కు వెళ్లే ప్రధాన రహదారి భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ బృందం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు లింగాల శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలపై అవగాహన సమావేశం

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి దీప సూపరింటెండెంట్ (సి యస్), డిపార్ట్మెంటల్ ఆఫీసర్ (డి వొ), ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇష్టోడియన్లు తో పరీక్షల పై అవగాహన కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్వీఎస్ గురువయ్యశెట్టి మాట్లాడుతూ పరిక్షలను ఏ ఒక్క పొరపాటు లేకుండా ఏకధ్ఛందిగా నిర్వహించాల్సిన బాధ్యత సి వొ డి వొ లపై ఉందని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాల నడుమ పరీక్షలు నిర్వహించబడతాయని వివరించారు. ఇక, ఏ సిఎస్ లేదా డివో విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే, వారిపై బోర్డు ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు సమకూర్చాలన్నారు. మాల్ ప్రాక్టీసులను పూర్తిగా నిరోధించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేగాక, ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రబోష్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరిగా ఓపెన్ స్కూల్ పరీక్షలు కూడా తగిన ఏర్పాట్లతో నిర్వహించాలని సూచనలు సిఎస్ డివొఆకు ఇచ్చారు. అదేవిధంగా, ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ లాలెప్ప టౌన్ కళాశాల ప్రిన్సిపల్ సుంకన్న డిఇసి మెంబర్స్ యు విద్యావతి, జివిఎస్ సురేష్ చంద్ర డిస్ట్రిక్ట్ బల్క్ ఆఫీసర్ రమాదేవి జే ఐ అసిస్టెంట్ ప్రెసిడెంట్ ముదలి తదితదుర్థులు ప్రసంగించారు.

శివనామస్మరణతో మారుమోగుతున్న శ్రీగిరులు

జనసంద్రమైన శ్రీశైలం పాతాళ గంగలో పుణ్య స్నానాలు
జ్యోతిర్ముడులు సమర్పిస్తున్న శివ స్వాములు

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైల మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంబరాన్నంటాయి. ఈ బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు శివ స్వాములు శ్రీశైలం చేరుకోవడంతో శ్రీగిర్లు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి భక్తులు తమ తమ వాహనాలలో మరియు కాలినడకన వేల సంఖ్యలో శ్రీశైలం చేరుకుంటున్నారు. శ్రీశైలం చేరుకున్న భక్తులు పవిత్ర పాతాళ గంగలో పుణ్య స్నానాలుఆశ్రయించి స్వామి అమ్మవాలను దర్శించుకుని తమ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. శివ దీక్ష స్వీకరించిన శివ స్వాములు తమ జ్యోతిర్ముడి సమర్పించి సౌమ్య అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటున్నారు.

దేవస్థాన ఏర్పాట్లు : బ్రహ్మోత్సవాల్లో అధిక సంఖ్యలో శ్రీశైలం చేరుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా దేవస్థానం వారు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు శ్రీశైలం చేరుకొని తమ తమ వాహనాలను నిలుపుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు ప్రత్యేక క్యూ లైన్లు శివ స్వాములకు ప్రత్యేక క్యూ లైన్ క్యూ లైన్‌లో ఉన్న భక్తులకు అల్పాహారము భక్తులు సేదతీరేందుకు ప్రత్యేక చలువ పందిర్లు పాతాళ గంగలో పుణ్య స్నానాలు ఆచరించి ఎందుకు ప్రత్యేక ఏర్పాట్లు భక్తులకు అనుకూలంగా కావాల్సినన్ని లడ్డు ప్రసాదాలు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కాలినడకన వచ్చే భక్తులకు త్రాగునీరు మెడికల్ క్యాంపులు బక్తులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా ఉండేలాగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కార్యనిర్వణ అధికారి ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

రెడ్ క్రాస్ వైద్య శిబిరాలకు మందులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహా శివరాత్రి సందర్భంగా జిల్లాలోని అన్ని శైవ క్షేత్రాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ఉచిత వైద్య శిబిరాలకు అవసరమయ్యే మందులను వైద్య శిబిరం నిర్వహించే నిర్వాహకులకు పంపిణీ చేసినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మారుతికుమార్, ట్రెజరర్ నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, ప్యాట్రన్ సభ్యుడు సుధా మోహన్ రెడ్డి, మహానంది మండల రెడ్ క్రాస్ కన్వీనర్ అమర్నాథ్, సభ్యుడు స్వాములు, బండి ఆత్మకూరు మండల రెడ్ క్రాస్ కన్వీనర్స్ షరీఫ్, నూర్ భాషా , శ్రీనివాసులు, బనగానపల్లె మండలం రెడ్ క్రాస్ కన్వీనర్ సైపుల్ల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం పుణ్యక్షేత్రం పరిధిలోని పెచ్చేరువు, నంది మండపం, కైలాసద్వారం తదితర ప్రాంతాలతో పాటు మహానంది, ఓంకారం, భోగేశ్వరం, యాగంటి, డోన్ బుగ్గ పుణ్యక్షేత్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు అవసరమయ్యే మందులు అందజేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి, కాత్యాయని మెడికల్ స్టోర్ వారికి రెడ్ క్రాస్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరాలలో మొట్ట మొదటిసారిగా శ్రీశైలంలో రెడ్ క్రాస్ మొబైల్ హెల్త్ వ్యాన్ భక్తులకు అందుబాటులో ఉంటుందని, అందులో ఈసీజీ, ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్ తదితర అత్యాధునిక పరికరాలు ఉంటాయని, ప్రభుత్వ వైద్యుల పర్యవేక్షణలో ఈ వాహనం భక్తుల కొరకు వినియోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహానంది అమర్, యాగంటి సైపుల్ల, ఓంకారం శ్రీనివాసులు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : మండల పరిధిలోని కోయిల కొండ జిల్లా పరిషత్ విద్యార్థులకు జిల్లా విద్యాధికారి శ్యామూల్ పాల్ తృతీయ సోపాన్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు హుకుం సింగ్ మాట్లాడుతూ జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు సునిత, కృష్ణ సేవితలు పాల్గొని చక్కని ప్రదర్శినిచ్చారన్నారు దీంతో విద్యాధికారి జెండావిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను బహుమతిగా అందజేశారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని జైభీమ్ యువత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఆవుల సోమన్న డిమాండ్ చేశారు. శనివారం తహసిల్దార్ ఎంఏ. రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు అధికారంలోకి రాకముందు ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారం చేపట్టి ఎనిమిది నెలలు పూర్తి కావస్తున్నా ఏ ఒక్క హామీని అమలు చేసింది లేదని విమర్శించారు. జై భీమ్ యువత స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షులు మునిస్వామి, సభ్యులు హాజీ, అవినాష్, సతీష్, సవారి తదితరులు పాల్గొన్నారు.

రైతులందరూ గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - కోడుమూరు : మండలంలోని రైతులందరూ రైతు విశిష్ట గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.రవిప్రకాష్ కోరారు. శనివారం ఆయన మండలంలోని వర్కూర్ గ్రామంలో రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి, సిబ్బందికి పలు సూచనలు,సలహాలు చేశారు.అలాగే రైతు సేవ కేంద్రంలోని రైతులకు రైతు విశిష్ట గుర్తింపు కార్డు గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏవో రవి ప్రకాష్ మాట్లాడుతూ 11అంకెల రైతు గుర్తింపు కార్డు ఏ విధంగా చేసుకోవాలనే విషయం గురించి ఆర్ఎస్కే సిబ్బంది, రైతులకు వివరించారు. మండలంలోని ఉన్న పొలం పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతు కూడా రైతు గుర్తింపు కార్డును తీసుకోవాలన్నారు. ఆర్ఎస్కే లో రైతు పాసు పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు తో పాటు వన్ బి అడంగల్ తీసుకొని వెళ్ళి, రైతు విశిష్ట కార్డు నమోదు చేయించుకోవాలని చెప్పారు.మండలంలో ఇప్పటివరకు దాదాపుగా 7000మంది రైతులు గుర్తింపు కార్డులకు నమోదు చేసుకున్నారని,ఇంకా చాలామంది రైతులు వేరే పట్టణాలలో ఉన్న వారు చేయించుకోవాల్సి ఉందన్నారు.రైతు గుర్తింపు కార్డు నమోదు ప్రక్రియకు సమయం ఉన్నదని,ప్రతిరైతు కూడా గుర్తింపు కార్డు తీసుకోవాల్సిందిగా కోరారు.రైతు గుర్తింపు కార్డు డి-పట్టా,ప్రభుత్వమిచ్చిన భూములకు కూడా ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుడు దస్తగిరి,రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణానికి పెళ్ళిపెద్దగా రావాలని ఆహ్వానం

విశాలాంధ్ర - మహానంది : తన కల్యాణానికి పెళ్ళిపెద్దగా రావాలంటూ బ్రహ్మానందీశ్వర స్వామి వారిని ఆహ్వానించేందుకు శ్రీకామేశ్వరి దేవిసహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవ విగ్రహాలు నంద్యాలకు తరలి వెళ్లారు. శనివారం మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సాయంత్రం కళ్యాణ మండపంలో ఉత్సవ విగ్రహాలకు ఆలయ ఈఓ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారామ్ బట్, హనుమంతు శర్మ, ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ, ఉప ప్రధాన అర్చకు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఊరూరా భక్తులకు దర్శనమిస్తూ నంద్యాలకు కదలివెళ్లారు. నంద్యాలలో కొలువు తీరిన అన్నబ్రహ్మానందీశ్వర స్వామివారితో కలసి ఆదివారం రాత్రి తిరిగి మహా నంది క్షేత్రానికి రావడంతో 24న మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమ వుతాయి. ఈకార్యక్రమంలో ఎఈఓ మధు, సూపర్డెన్స్ శశిధర్ రెడ్డి, దేవిక, టెంపుల్ ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాసులు,శ్రీశైలం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మేలైన రకంగా టీబీజీ 141 గుర్తింపు

విశాలాంధ్ర - వెలుగోడు: వెలుగోడు మండలం మాధవరం గ్రామంలో రైతులు సాగుచేసిన టీబీజీ -141, టీబీజి-104(చెక్) విబిఎన్8 రకాలైన మినుము మీనికిట్లు క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ,నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య పరిశీలించారు. వారు మాట్లాడుతూ టీబీజీ141 మినుము రకం పెద్ద ఆకులు, లావు గింజలతో కుడి 5-6 కాయలు, పల్లాకు తెగులు తట్టుకునే రకం మరియు సగటు ఎకరాకు 9- 10 క్వింటాలు దిగుబడి అంచనా వేయడమైనది, టీబీజీ 104, విబిఎన్8 రకాలతో పోల్చితే టీబిజీ 141 మేలైన రకంగా ఉందని తెలిపారు. విబిఎన్8 పంటలో ఆశించిన పల్లాకు తెగులు యొక్క నమూనాలను పరీక్షా నిమిత్తం వారు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు తెగుళ్ళ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య, టెక్నికల్ అసిస్టెంట్ సుధీర్ కుమార్, వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి నాగలింగం పలువురు రైతులు పాల్గొన్నారు. వెలుగోడు రైతు సేవ కేంద్రాలకు వచ్చిన యూరియా స్టాక్‌ను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పరిశీలించారు. మండలానికి శనివారం 250 టన్నుల యూరియా స్టాక్ రైతు సేవ కేంద్రాలకు ప్రైవేటు డీలర్లకు సొసైటీకి చేరినది, కావున రైతులకుఅవసరమేరకు యూరియాను పంపిణీ చేస్తామని అన్నారు.

ఉరుసును సామరస్యంగా నిర్వహించుకోవాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని పెద్దవంగలి గ్రామంలో మార్చి నెల 12, 13వ తేదిలలో నిర్వహించనున్న శ్రీదస్తగిరి స్వామి ఉరుసు ను సామరస్యంగా, శాంతి యుత,పండుగ వాతావరణంలో నిర్వహించుకో వాలని ఆళ్ళగడ్డ రూరల్ సిఐ మురళిధర్ రెడ్డి సూచించారు. ఆయన శనివారం చాగలమర్రి పోలీసు స్టేషన్లో పెద్దవంగలి గ్రామంలోని శ్రీహజ్రత్ దస్తగిరి స్వామి దర్గా కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో శ్రీదస్తగిరి స్వామి ఉరుసును ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మత సామరస్యాన్ని చాటుకుంటూ ప్రశాంత వాతవరణంలో ఉరుసును నిర్వహించుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల పాదయాత్రను విజయవంతం చేయండి
నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం ప్రారంభమయ్యే పాదయాత్రను జయప్రదం చేయాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అధ్యక్షతన శ్రీశైల పాదయాత్ర విజయవంతం కోసం కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ నంద్యాల, పాణ్యం, నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గాలలోని బైరెడ్డి అభిమానులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తన వెంట నల్లమల అడవిలో సుమారు 50 కిలోమీటర్ల దూరం కాలినడక ద్వారా శ్రీశైల మల్లన్న జాతరకు తరలివస్తున్నారని, తన వెంట వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తాగునీరు, ఆహారం, మందులు అందుబాటులో ఉంచామన్నారు. అటవీ చట్టాలకు అనుగుణంగా తమ ఆధ్యాత్మిక శ్రీశైలం పాదయాత్ర సాగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీ కార్యాలయం ఇంచార్జి నరహరి విశ్వనాథ్ రెడ్డి, నంద్యాల మండల టీడీపీ నాయకురాలు బైరెడ్డి శంకరమ్మ, భగీరథరెడ్డి, పోలూరు నాగేశ్వరరెడ్డి, గణపం పుల్లారెడ్డి, దినేష్ రెడ్డి, మనోజ్ రాయల్, బిఎస్ఎన్ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, పాణ్యం శ్రీనివాసయాదవ్, అజయ్, సూరి, వార్డు ఇంచార్జి శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి
నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు..

విశాలాంధ్ర -కర్నూలు సీటీ : నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం ఆయన బి.క్యాంపు, శరీన్ నగర్, రాఘువేంద్ర నగర్ ప్రాంతాల్లో, పూర్తైన రహదారులు, మురుగు కాలువలు, కల్వర్టు నిర్మాణ పనులను, అలాగే పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల నిర్మాణాల్లో నాణ్యతను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, క్యూరింగ్ పూర్తి అయిన తరువాతనే పనుల చివరి బిల్లులు పెట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖర్, డిఈఈలు గిరిరాజు, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏఈ భాను ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు ఆరవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సంజీవరెడ్డి శనివారం తెలిపారు. గుర్తింపు పొందిన పాఠశాలలో ప్రస్తుతం విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదివే విద్యార్థుల అర్హులన్నారు. ఈనెల 25వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఓసి,బిసి విద్యార్థులు రు 150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ 75 ఫీజు చెల్లించలని, ఓసి బిసి విద్యార్థులు 1-9-2013నుండి 31-8-2015మధ్య, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 1-9-2011నుండి 31-8-2015 మధ్య జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 20వ తేదీన ప్రవేశ పరీక్ష తెలుగు ఆంగ్లం మాధ్యమంలో ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలోని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : బ్రహ్మానంద చారి

విశాలాంధ్ర - బనగానపల్లె : విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అని జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బ్రహ్మానంద ఆచారి పేర్కొన్నారు. మండలం పరిధిలోని నందివర్గం ఎస్సీ హాస్టల్ నందు చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన జెకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మహమ్మద్ రఫీ ,డి భాస్కర్ రెడ్డి, ఎం మధు శేఖర్, మోసు విష్ణువర్ధన్ విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.